


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 1 సెప్టెంబర్ 2025 12 పేజీలు


### చెన్నూరు ఎస్‌బీఐ -2 బ్యాంకు స్కామ్‌లో
# 44 మంది నిందితుల అరెస్ట్
## - నిందితుల్లో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు
## - 15.237 కిలోల బంగారు ఆభరణాలు, రూ.1.61 లక్షల నగదు స్వాధీనం
## - వివరాలు వెల్లడించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**సూర్య-గోదావరిఖని:**
బ్యాంక్‌లో ఖాతాదారులు వారి అవసరాలు, భద్రత నిమిత్తం బ్యాంకులో తాకట్టు పెట్టిన 402 ఖాతాలకు చెందిన 25.17 కిలోల బంగారు ఆభరణాలు తీసుకెళ్లి పలు ప్రవేటు రుణ సంస్థల్లో తాకట్టు పెట్టడంతో పాటు ఏటీఎంలో నిల్వచేయాల్సిన (మిగతా 2లో)



### టేకుర్తిలో మహిళ
# దారుణ హత్య
## - ఏడు నెలల గర్భిణిని కత్తితో మెడ కోసి హత్య
## - ఆస్తి తగాదాలే కారణమంటున్న గ్రామస్తులు

**సూర్య, ఇల్లందకుంట**
ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో శనివారం సాయంత్రం మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములుకి ఇద్దరు భార్యలు ఉన్నారు. రెండవ భార్య ముద్రబోయిన తిరుమల (29) ను గత ఏడు సంవత్సరాల క్రితం రాములు వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి మొదటి భార్య, ఇద్దరు కొడుకులకు తండ్రికి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రెండో భార్య తిరుమల పేరుపై అదే గ్రామంలో ఇల్లు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. మృతురాలు ఏడు నెలల గర్భవతి కావడంతో ఆస్తిలో వాటా





అడుగుతుందన్న భయంతో గొడవ ముదిరి చివరికి హత్యకు దారి తీసినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. హత్యకు గురైన మహిళది చిగురు మామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామం. మొదటి భార్య చిన్న కుమారుడు బన్నీ తేజనే కత్తితో మెడ కోసి ఈ హత్య చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. సంఘటన స్థలానికి రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ లు చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు.

### కరీంనగర్‌లో గణేష్ మండపాలను సందర్శించిన
# పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ నగరంలోని చైతన్యపురి, రాంనగర్, గోదాము గడ్డ, మార్వాడి మందిర్, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, నాఖా చౌరస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడిన కమీషనర్, నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది (మిగతా 2లో)









### భక్తి భావాలను పెంచుతున్న
# వినాయక మండపాలు

**సూర్య, హుజురాబాద్**
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ ప్రాంతంలో వివిధ వినాయక మండపాల వద్ద ప్రతిరోజు జరుగుతున్న కార్యక్రమాలతో ప్రజలలో భక్తి భావాలను పెంచుతున్నాయి. ప్రతి ఏడాది భాద్రపద మాసంలో శుక్ల చతుర్థి రోజున హస్తా నక్షత్రం నుండి వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతాయి. తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న వినాయకుడు ఈనెల ఐదున గంగాప్రవేశం చేయనున్నారు. వినాయక చవితి నుండి తొమ్మిది రోజుల పాటు వినాయక మంటపాలు ఏర్పాటు చేసిన భక్త సమాజాల వారు రోజుకో రకమైన పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నారు. కుంకుమ పూజ హెూమం భజనతో పాటు కలశపూజ లాంటి అనేక భక్తి భావంతో నిండిన కార్యక్రమాలు (మిగతా 2లో)





# చెన్నూరు ఎస్‌బీఐ -2 బ్యాంకు స్కామ్‌లో 44 మంది నిందితుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

క్యాష్‌ను కాజేసిన నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఆదివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ అంబర్ కిషోర్ ఝూ నిందితుల వివరాలను వెల్లడించారు. చెన్నూరు ఎస్‌బీఐ -2 బ్యాంకు కు సంబంధించిన బ్రాంచ్ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా ఫిర్యాదు మేరకు చెన్నూరు పోలీసులు బ్యాంకులో జరిగిన స్కాం విషయంలో దర్యాప్తు చేపట్టగా 402 గోల్డ్ లోన్ ఖాతాలో ఉన్న 25.17 కిలోల బంగారు ఆభరణాలు, నగదు రూ.1.10 కోట్లు దుర్విని యోగం చేయబడి, దొంగిలించబడినట్లు నిర్ధారణ కావడం జరిగిందని తెలిపారు. వెంటనే నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్ కు అప్పగించడం జరిగిందని, ప్రత్యేక పోలీసు బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి, క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతా ను ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉండడంతో లోతుగా దర్యాప్తు చేసినట్లు వివరించారు. తమ దర్యాప్తులో భాగంగా క్యాషియర్ నరిగె రవీందర్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ నష్టాన్ని పూడ్చడానికి, మళ్లీ బెట్టింగ్ లో పెట్టుబడుల కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి ఈ స్కాం కు పాల్పడినట్లు సీపీ తెలిపారు. బ్యాంక్ కరెన్సీ చెస్ట్ యొక్క తాళం మేనేజర్, క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉంటుందని, మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చాడు. దీంతో నరిగె రవీందర్ మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగదు దొంగిలించేందుకు పథకం రచించాడు. ఇందులో భాగంగా అక్టోబర్ 2024 నుండి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహి తులు కొంగోండి బీరష్ , కొడాటి రాజశేఖర్, బొల్లి కిషన్ కు అప్పగించే వాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారు. ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నట్లు తమ విచారణలో వెలుగైనట్లు చెప్పుకొచ్చారు. అలాగే క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది, స్నేహితుల పేర్లతో తప్పుడు 42 గోల్డ్ లోన్లు మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు విత్‌డ్రా చేసుకున్నాడు. వీటితోపాటు క్యాషియర్ రవీందర్ ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బు అపహరించేవాడని తెలిపారు. ఇట్టి



స్కామ్ లో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు, వారికి సహకరించిన 41 మంది మొత్తం 44 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు వివిధ ప్రవేటు రుణ సంస్థల నుండి 15.23 కిలోల బంగారు నగలు రికవరీ చేయడం జరిగిందని, మిగతా బంగారు ఆభరణాలను కూడా త్వరలోనే రికవరీ చేస్తామని చెప్పారు. అయితే ఇందులో ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీ మేనేజర్ ల పాత్ర పై విచారణ జరుగుతుందని త్వరలో మరి కొంతమంది పేర్లు బట్టబయలు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలో చాకచక్యంగా ఛేదించిన మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, చెన్నూరు ఏసిపి ఏ.వెంకటేశ్వర్, ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు, ఆర్.బన్సీలాల్ , డి.వేణు చందర్, ఏ.ఆశోక్, కె.నరేష్ కుమార్, బాబురావు, ఎస్సైలు పి.సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీ ప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్, రవి, హెడ్ కానిస్టేబుళ్లైన శంకర్, రవి, పీసీ లు రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి ని రామగుండం కమిషనర్ అభినందించారు.

## గణేష్ మండపంలో చదరంగం పోటీల కు విశేష స్పందన

సూర్య కరీంనగర్



కరీంనగర్ లోని పాత బజార్ గోల్డెన్ యూత్ సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమీ నిర్వహణలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపంలో జరిగిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాల నుంచి 150 మందికి పైగా చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ పెద్దపల్లి తాసిల్దార్ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేశ్వర మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించిన గోల్డెన్ యూత్ నిర్వాహకులు అంబ్రిష్ , టింకు మరియు జీనియస్ చెస్ అకాడమీ నిర్వాహకులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య డైరెక్టర్ అనుప్ కుమార్ గోల్డెన్ యూత్ నిర్వాహకులు అమ్రిష్ బాల కుటీర్ ఫౌండేషన్ శ్రీనివాస్ కోదూరు ప్రకాష్ గౌడ్ ప్రమోద్ కుమార్ రాపర్తి ప్రసాద్ సృజన్ కుమార్ న్యూరో ఫిజీషియన్ చంద్ర శ్రీనివాస్ తాటిపల్లి సతీష్ బాబు చీఫ్ ఆర్బిటర్ అరుణ్ రేవిక్ నితిన్ ప్రభుచంద్ర స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు,నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

సూర్య సిరిసిల్ల టౌన్



ఆశా వర్కర్ల హక్కుల సాధనకై సెప్టెంబర్ 1చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళతారనే ముందస్తుగా ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి భయభ్రా ంతులకు గురి చేయడం మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. ఈ సంద´ర్భంగా వారు మాట్లాడుతూ నేడు హైదరా బాదులో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనే ఆశలను ముం దస్తు అరెస్టు చేయడం ఆశాలపై ప్రభుత్వం ప్రయోగిస్తున్న అక్రమ నిర్బంధాన్ని ఆపివేయాలని అన్నారు.అక్రమ అరెస్టులు,నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## వినాయక భక్తులకు ఉచిత రక్త పరీక్షలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో గల బాలమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మంట పం వద్ద ఆదివారం భక్తులకు హన్మకొండకు చెందిన రాడార్ డయాగ్నోసిస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు రక్త పరీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బాలమిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు రాడార్ డయాగ్నోసిస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

**- కాకతీయ కాలనీలో ముగ్గుల పోటీలు....**

హుజురాబాద్ పట్టణంలో కాకతీయ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలువురు మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలైన స్పందన, అశ్విని, సంధ్యలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అనంతరం సదాశివరెడ్డి, సుభాషిని దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## గంగపుత్ర గణేష్ మండపం వద్ద అన్నదానం

సూర్య ధర్మపురి

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ధర్మపురి పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అన్నదానంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న, సహకరించిన వారికి సంఘ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



## భక్తి భావాలను పెంచుతున్న వినాయక మండపాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. భక్త సమాజాల వారు వినాయక మండపాల వద్ద ఉదయం సాయంత్రం వేళల్లో భక్తి రస పాటలు వేయడం, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేద పండితులతో ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. దీనికి తోడు వినాయక విగ్రహాన్ని కాయగూరలతో, తమలపాకులతో, కరెన్సీ నోట్లతో అలంకరిస్తారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు అనంతరం వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనికి తోడు లక్ష్మీ పూజ, గణపతి హోమం, ఉండ్రాళ్ళ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనేక రకాలైన భక్తిరస, భక్తి ప్రధాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ప్రజల్లో భక్తి భావాలు పెంపొందుతాయని చెప్పవచ్చు.

## కరీంనగర్‌లో గణేష్ మండపాలను సందర్శించిన పోలీస్ కమీషనర్

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు రామచంద్రరావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, రమేష్, విశ్వహిందూ పరిషత్ నుండి రాధాకృష్ణ రెడ్డి, రమేష్ లు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సూర్య, హుజురాబాద్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ పట్టణానికి చెందిన బొడిగె సందీప్ మృతి చెందాడు. సందీప్ తండ్రి బొడిగె తిరుపతి కి 1994 - 1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బొడిగె తిరుపతి చదువుకోగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు సందీప్ మృతి చెందాడు. కాగా సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కొందరు మిత్రులు ఆదివారం పిల్లలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని తండ్రి తిరుపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిని శశి భూషణ్, చీకోటి వెంకట రమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు



సూర్య రుద్రంగి

గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు వినాయక మండపాల వద్ద బొజ్జగణపయ్యకు ఆదివారం నిర్వహకులు ప్రత్యేక పూజలు చేశారు. సాయి నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీజే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ యూత్, శ్రీనగర్ పటేల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద బొజ్జగణపయ్యకు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ సంవత్సరం సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగాపండాలని మనస్ఫూర్తిగా గణపయ్యను కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, తర్రె లింగం, గంగం మహేష్, మంచె రాజేశం, చెప్యాల గణేష్, కంటె రెడ్డి, దుబ్బ రవి, కొడగంటి శ్యామ్, వినాయక మండపాల నిర్వాహకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 1 సెప్టెంబర్ 2025



# టోకెన్లతో రైతులకు టోపీ

## - యూరియా కొరత పై మండిపడ్డా రైతు సంఘ నాయకులు

**సూర్య చందుర్తి**

యూరియా వస్తుంది అంటూ సొసైటీ లు రైతులకు టోకెన్స్ ఇచ్చి 20 రోజులు గడిసిన ఇప్పటికి యూరియా రాక రైతులు ఆందోళన చందుతున్నారని చందుర్తి మండల రైతు సంఘము ఆధ్వర్యంలో రైతులు టోకెన్స్ తో ఆదివారం నిరసన వ్యక్తం చేసారు. యూరియా కొరత నివారించాలని రైతులు చేతులెత్తి కోరిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నది అని గత నెల 12న చందుర్తి సొసైటీ లో క్యూలో నిలబడి ఆవేదన వ్యక్తం చేస్తే. కొంతమంది రాజకీయ నాయకులు. ఏ డి ఓ సిరిసిల్ల గారు ఎలాంటి యూరియా కొరత లేదని రాజకీయ లబ్ధి కోసమని గొంతు చించుకొని మాట్లాడినారని రైతులను విభజించుకుంటూ టోకెన్ల పేరుమీద. టోపి పెట్టినారుఅని ఈరోజు వరకు యూరియా రాలే దీనికి అధికారులు సమాధానం చెప్పాలిఅని ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలిఅని. పొలాలు నాటేసి రెండు నెలలు అవుతుంది 50 55 రోజుల్లో యూరియా పొటాషి వేస్తారు. కానీ ఇప్పటివరకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందిఅని. ఏమన్నా అంటే రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు వేసుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండ్రుఅని వాస్తవమైన రైతులు యూరియా గురించి రోడ్డుమీదికి వస్తలేరని దొంగ మాటలు చెబుతున్నా ఈ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర



ప్రభుత్వం బాధ్యత అంటది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అంటది. ఎవరి లోపం ఎవరు బాధ్యులు ప్రభుత్వానికి తెలుసు మాకు అవసరం యూరియా గుడ్డివాడికి కంటిచూపు అవసరం అన్నట్టు సామెత. రైతుకు యూరి అవసరం వెం టనే యూరియా సరఫరా చేయాలని లేనియెడల చలో కలెక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య,ప్రెస్ మిత్రులకు నమస్కారములు యూరియా కొరత నివారించాలని రైతులు చేతులెత్తి కోరిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నది ఈనెల 12వ తారీకు రోజు సహకార బ్యాంకు క్యూలో నిలబడి ఆవేదన వ్యక్తం చేస్తే. కొంతమంది రాజకీయ నాయకులు. ఏ డి ఓ సిరిసిల్ల గారు ఎలాంటి యూరియా కొరత లేదని రాజకీయ లబ్ధి కోసమని గొంతు చించుకొని మాట్లాడినారు. రైతులను విభజించుకుంటూ టోకెన్ల పేరుమీద. టోపి పెట్టినారు ఈరోజు వరకు యూరియా రాలే దీనికి అధికారులు సమాధానం చెప్పాలి ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలి. పొలాలు నాటసి రెండు నెలలు అవుతుంది 50 55 రోజుల్లో యూరియా పొటాషి వేస్తారు. కానీ ఇప్పటివరకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఏమన్నా అంటే రాజకీయ నాయ కులు ఖద్దరు బట్టలు వేసుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండ్రు వాస్తవమైన రైతులు యూరియా గురించి రోడ్డుమీదికి వస్తలేరని దొంగ మాటలు చెబుతున్నా ఈ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అంటది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అంటది. ఎవరి లోపం ఎవరు బాధ్యులు ప్రభుత్వానికి తెలుసు మాకు అవసరం యూరియా గుడ్డివాడికి కంటి చూపు అవసరం అన్నట్టు సామెత. రైతుకు యూరి అవసరం వెంటనే యూరియా సరఫరా చేయాలని లేనియెడల చలో కలెక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. చిలుక పెంటయ్య రైతు సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ దుమ్ము ఆనందు ఏ రెడ్డి రాజిరెడ్డి. లక్కర్సు మహేష్. నన్మాసు దుద్దిళ్ల లచ్చిరెడ్డి రవీందర్ రెడ్డి లింగాల నారాయణ. మర్రి మల్లయ్య తదితరు రైతులు పాల్గొన్నారుమాజీ సర్పంచ్ దుమ్ము ఆనందు ఏ రెడ్డి రాజిరెడ్డి. లక్కర్సు మహేష్. నన్మాసు దుద్దిళ్ల లచ్చిరెడ్డి రవీందర్ రెడ్డి లింగాల నారాయణ. మర్రి మల్లయ్య రైతులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**




మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శనివారం బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ఖండిస్తూ ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, ఫ్యాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి నాయకులు శంకర్ ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వెంకన్న మల్లయ్య ప్రవీణ్ రాజ్ గౌడ్ నర్సింలు నాంపల్లి కుమార్ గణేష్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ రిజర్వాయర్ లో 1.59 టిఎంసి ల నీరు

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి 4 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోత కొనగుతుంది. 3. 5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 1.59 టిఎంసి జలం చేరుకుంది. మిడ్ మానేరు నుండి 12800 క్యూసెక్కుల నీరును ఎత్తిపోయగా,11 వ ప్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 9900 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.



## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని, వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత బిజెపి నాయకులకు లేదని, దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం అని,మతం పేరుతో దేశంలో అల్లర్లు,ఓట్ల కోసం దేవుడిని వంచించే నైజం బీజేపీ నాయకులదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోర లక్ష్మీరాజం,బండి పరుశరాములు,పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపల్లి ఆనందం,సామల రమేష్, మోర కిరణ్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల తిరుపతి,బైరి వేను,రంగు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి కి ప్రత్యేక పూజల్లో మాజీ ఎంపిపి వూట్కూరి

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట లో "హనుమాన్ నగర్" లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుడికి ప్రత్యేక పూజలను ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ వూట్కూరి వెంకట రమణారెడ్డి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎంపిపి ని శాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, నాయకులు చిట్టి ప్రదీప్ రెడ్డి, తిప్పారపు రమేష్, నాగరాజు ,బండారి దేవయ్య, మామిడి శ్రీనివాస్, మొగిలి బాబు, అజయ్, గొడుగు హరికుమార్, దయ్యాల రామకృష్ణ, బొల్లం శ్రీనివాస్, చంద్రం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ లో బీసీ బిల్లు ఆమోదం పై హర్షం

### - మానకొండూరు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై మానకొండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కు, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నాడు లేనివిధంగా బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాబోయే స్థానికి సంస్థల ఎన్నికల్లో అత్యధిక జెడ్పి చైర్మన్లు,ఎంపిపి లు, బిసి లు అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణం స్థానిక గాంధీ నగర్‌లో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయక మండపంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాంధీ నగర్ లో కొలువుదీరిన విఘ్న వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. పలువురు దంపతులు ఈ సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు కోడం అమర్నాథ్, వడ్డేపల్లి బంగారి,పత్తిపాక కృష్ణ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ తల్లిని దూషించారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి మహిళా మోర్చా, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మాట్లాడుతూ బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహమ్మద్ రిజ్వి నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.సభ్య సమాజం తలదిం చుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ తల్లిని అవమానించ డం అంటే యావత్తు మహిళల్ని అవమానించినట్లే నని,రాహుల్ గాంధీ సమాజంలోని మహిళలందరి కీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,ఎస్టి మోర్చా పట్టణాధ్యక్షుడు మొగిలి రాజు,జిల్లా వాణిజ్య సెల్ కో కన్వీనర్ వంగా దేవేందర్ రెడ్డి,మోర శ్రీహరి,సిద్ధి దేవరాజు, రాహుల్,ప్రతాప్,బండారి వెంకన్న,పల్లికొండ నరసయ్య,పట్టణ ఉపాధ్యక్షురాలు మాధవి పూర్ణిమ,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు పూర్ణిమ,తంగళ్ళపల్లి అధ్యక్షురాలు భవిత తదితరులు ఉన్నారు.నిరసనకు ముందస్తుగా బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 1 సెప్టెంబర్ 2025



# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

**- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. జగిత్యాల పట్టణం లో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం శాశ్వత బియ్యం దాతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత చేతుల మీదుగా వాల్మీకి ఆవాసానికి 60 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చక్కటి వసతి, భోజనం ఇతర సదుపాయాలు కల్పించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నత ంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. వాల్మీకి ఆవాసానికి తమ వంతు సాయంగా ప్రతి సంవత్సరం పిల్లలకు



అవసరం అయిన బియ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన శాశ్వత బియ్యం దాతల సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తారని అలాంటి వారందరికీ సహాయం అందించడం ఏ ప్రభుత్వాల వల్ల కూడా సాధ్యం కాదన్నారు. సమాజంలోని అందరి అవసరాలను ప్రభుత్వాలు కొంతమేరకే తీర్చే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన ఇలాంటి దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్య ద్వారానే పేదరికంతోపాటు సమాజంలోని అనేక రుగ్మతలను రూపు మాపవచ్చన్నారు. గత 32 సంవత్సరాలుగా సామాజిక స్పృహ కలిగిన దాతల సహకారంతో గ్రామీణ నిరుపేద విద్యార్థులకు భారతీయ సంస్కృతి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, ఎలగందుల కైలాసం, సభ్యులు అశోక్ రావు, సంపూర్ణాచారి, గౌరీశెట్టి హరీశ్, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ తో పాటు శాశ్వత బియ్యం దాతలు నూనె శ్రీనివాస్, వావిలాల శేఖర్, దువ్వ రాజు, ఉత్తూరి ఈశ్వర్,యాంసాని సంతోశ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల లోని లక్ష్మీదేవి పల్లి గ్రామ ంలో గల అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు గంగాధర్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులను పలువురు అభిన ందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాజయ్య, కాలనీవాసులు బర్ల గంగాధర్, మ్యాకల రాజేష్, కుంటాల శేఖర్, పసుల రాజు,బర్ల రమేష్,కుంటాల నర్సయ్య,కుంటాల గంగాధర్, రాజుకుమార్,నక్క రంజిత్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మహిపాల్ రెడ్డి, రాకేష్, మహిళలు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టిన నాయకులు

**-కోరుట్ల వయ బస్సు ఆదివారం నుండి పునప్రరంభం**

**సూర్య కొడిమ్యాల**



కోరుట్ల నుండి కొడిమ్యాల మీదుగా కరీంనగర్ వెళ్లే బస్సు గత కొద్ది రోజుల నుండి రోడ్డు సౌకర్యం సరి గా లేకపోవడంతో అధికారులు నిలిపివేశారు దీంతో మేడిపల్లి, కథలాపూ ర్, కొడిమ్యాల మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్పందించిన కొడిమ్యాల మండల రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి, బిజెపి నాయకుడు తిరుపతి తో కలిసి సుమారు 50 వేల రూపాయల ఖర్చుతో రెండు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మ తులు చేపట్టారు 60 నుంచి 70 ట్రాక్టర్ ట్రిప్పుల మొరాన్ని పోసి బ్లేడ్ బండి తో చదును చేసి బస్సు సౌకర్యాన్ని మెరుగుపరిచారు.కాగా బస్సు సౌకర్యాన్ని పునః ప్రారంభించిలని డిపో మేనేజర్ కు శనివారం విన తి పత్రం అందజేశారు దీనికి స్పందించిన అధికారులు ఆదివారం నుండి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు ఓవైపు రోడ్డు రిపేరు కావడం మరోవైపు బస్సు సౌకర్యం మెరుగుపడటంతో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా వేల్పుల రణధీర్

**- కో-కో ఆర్డినేటర్ గా ఎం,ఏ అబ్దుల్ నవీద్ ల నియామకం**

**సూర్య కోరుట్ల రూరల్**





తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం రోజున విడుదల చేశారు.. కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా ఐలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, కో కో ఆర్డినేటర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం,ఏ అబ్దుల్ నవీద్ లు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైనటువంటి రణధీర్,అబ్దుల్ నవీద్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియాను మరింత పటిష్టంగా తయారు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. మా నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు , మరియు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కిడ్నీ బాధితుడి వైద్యం కోసం ఆర్థిక సహాయం

**సూర్య సారంగాపూర్**



రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం చేయించుకోలేని దిన స్థితిలో ఉన్న బాధితుడికి వైద్య ఖర్చులకోసం ఫేస్ బుక్ మిత్రులు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన నలువాల రాయపోచయ్య గతంలో కూలి పని చేస్తూ భార్య, పిల్లల్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మూడేళ్ల క్రితం రాయపోచయ్యకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. భార్య గంగమ్మ కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా భర్త వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, వీరి దీనస్థితిని ధర్మపురి పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని ఆగస్టు 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేస్తూ బాధితుడి వైద్య ఖర్చులకు సహాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి గంగమ్మ బ్యాంకు ఖాతాకు రూ. 1.22 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుత వైద్య ఖర్చులకు వాటిలో నుండి కొంత మొత్తాన్ని జగిత్యాల బ్యాంక్ అధికారుల చేతుల మీదుగా గంగమ్మకు అందించగా, మిగతా డబ్బులు ఆమె ఖాతాలో జమ చేసినట్లు సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ గ్రామస్తులు అభినందించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్ట్ అభ్యంతరాల పరిశీలన

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మండల పరిషత్ కోరుట్ల కార్యాలయములో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షు లు మరియు ప్రధాన కార్య దర్శులతో గ్రామ పంచా యతీ ఎన్నికల వార్డ్ ముసాయిదా ఓటర్ లిస్ట్ మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ పై ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలుపుటకు కొరకు సమావేశము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి. రామకృష్ణ , దారిశెట్టి రాజేష్ , ముక్కెర లింబాద్రి , పంచిరి విజయ్ కుమార్, రఫీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమం

**సూర్య కోరుట్ల రూరల్**



రాహుల్ గాంధీ బీహార్లో జరుగుతున్న సభలో దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమ్మ ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిజెపి నిరసనలు నిర్వహించారు. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు పంచిరి విజయకుమార్, జగిత్యాల జిల్లాలు ఐటీ ఇన్చార్జి బదుగు భూమేష్,మండల ప్రధాన కార్యదర్శి విఠల్ రాజేందర్రెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చల్ల లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు మరిపెల్లి చంద్రశేఖర్, తోకల ఎర్రన్న, మండల నాయకులు శంకు నరేందర్, పైడిమడుగు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల త్రిశక్తి ఆలయంలో ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం దుర్గామాత ఆలయంలో మహిళలను ఒక చోట అందరిని కలిపి గోరిం టాకు పెట్టుకొని సంబరాలు నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలిపారు.శ్రీ దుర్గామాత సన్నిధిలో మహిళలందరు గోరింటాకు పెట్టుకొని అమ్మవారిని ప్రార్థిస్తూ,ప్రతి ఇంట్లో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవి అనుగ్రహం,ఆశీస్సులతో పసుపు కుంకుమలతో నిత్యం సౌభాగ్యంగా ఉండాలని దీవించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని మహిళలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## నాగారం గుట్ట పొలాల రహదారిలో నాట్లు వేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలం లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేసీఆర్ సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ



ఇచ్చిందేమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్ననాడు పుట్ట మధు గారు కోటి ముప్పై లక్షలతో రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. నాగారం నుండి గుట్ట పొలాలలకు ( రంగపూర్ ) కు వెళ్లే దారి కొంతమేరకు పనులు జరిగిన, చినుకులు పడితే ఇబ్బంది గా మారుతుండం తో మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ ఆధ్వర్యంలో బురదపై నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపిపిలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్లు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షుడు కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, నాగారం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఇట్టవేన రవి, బిఆర్ఎస్ నాయకులు పెండ్లి నారాయణ, పంతకానీ రవి, పల్లె నారాయణ, నడిగొట్టు సంపత్, బొడ్డుపల్లి సతీష్, సాగి ఉపేందర్ రావు, గుర్రం శంకర్, కొండిల్ల ఓదెలు, ఉడిద శ్రీకాంత్, మాడిశెట్టి రాయమల్లు, బాలకృష్ణ కొయ్యడ కుమార్, కొండిల్ల అనిల్, ఆకనపల్లి సుధాకర్, పొట్ల శంకర్, డబ్బేట రాజయ్య లు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ అధ్యక్షుడి ని సన్మానించిన మాజీ మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ సాయిరాం గార్డెన్ లో టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యా ల రాజిరెడ్డి ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదివారం సన్మానించారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తూ పదవి విరమణ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సాంబయ్య, పింగళి సంపత్ రెడ్డి, శంకేశి రవీందర్, మ్యాదరబోయిన కుమారస్వామి, పూదరి సత్యం, దామెర శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య, అల్లం తిరుపతి, అసం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కుర్మపల్లిలో వానరానికి అంత్యక్రియలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మనుషులనే పట్టించుకోని ఈ రోజుల్లో కొంతమంది జంతువుల పట్ల సానుభూతి, ప్రేమ చూపిస్తుంటే ఇప్పటికీ మానవత్వం, ప్రేమాను రాగాలు బతికే ఉన్నాయని అనిపి స్తోంది. కనీ సం రోడ్డు ప్రమాదంలో ఎవరై నా గాయప డినా, చనిపోయినా మనకెం దుకులేనని వెళ్లి పోయే ఈ రోజుల్లో ఓ వానరానికి (కోతి) ఆదివారం ఘనంగా అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన ఆదివారం పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు మృతి చెందిన కోతికి స్థానికులు పూలమాలవేసి జై శ్రీరామ్ అని నినాదానంతో హనుమంతుని స్మరించు కుంటూ మనిషివలె వానర అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జడల శ్రీనివాస్, మేడగొని తిరుపతి, మెర్గువేన ఓదెలు, పెంద్యాల ప్రశాంత్, ధర్మపురి అరుణ్ కుమార్, సందవేన శ్రీనివాస్, చల్ల రమేష్, జడల రామాంజనేయులు, మామిడిపెల్లి శ్రీనివాస్, రమటెంకి తిరుపతి, జోగుల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య - సుల్తానాబాద్**



గణపతి నవరాత్రి ఉత్సవా లలో భాగంగా పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో వెలిసిన గణనాథులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

పట్టణంలోని శాస్త్రీనగర్, గాంధీనగర్, హనుమాన్ వీధి, వేణుగోపాల స్వామి ఆలయంలో కొలువైన వినాయకులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థాన డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు వేగోళం అబ్బయ్య గౌడ్ లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గణపతి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో కండువాలతో ఘనంగా సత్కరించారు. శస్త్రీనగర్ గణపతి మండపం వద్ద పురోహితులు గూడ రమేష్ శర్మ మంత్రోచ్ఛారణ ల మధ్య మహిళలు కుంకుమ పూజలు చేశారు. పలు మండపాల్లో భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమ ంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాబురావు, మేరుగు యాదగిరి, తుమ్మ రాజ్ కుమార్, మేడి శ్రీధర్, సామల రాజేంద్రప్రసాద్, వేగోళం శంకర్, శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ వెంకన్న, దేవరకొండ మణిదీప్, దూడం లింగమూర్తి, జూపాక కుమార స్వామి, శ్రీకాంత్, తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి, ఎల్లే శివ,, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండ లం లో గణపతి నవ రాత్రోత్సవాల సందర్భ ంగా వినాయక మండ పాల్లో ప్రతిష్టిం చిన ఆదిదేవుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ని శాలువాతో సన్మానించారు. అనవేన దేవయ్య నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్ర మంలో భారీగా భక్తులు పాల్గొన్నార.

## ఆర్జీ-3 స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షుడిగా జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3, ఏపిఎ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఆర్జీ-3 ఎస్వోటు జీఎం ఏం.రామ్మోహన్, చీఫ్ కో-ఆర్డినేటర్ గా ఆర్జీ-3 పర్సనల్ డిజిఎం బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి గా ఓసీపీ-1 సీనియర్ పీవో కె.సాయి స్వరూప్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూపాలపల్లి అసిస్టెంట్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ గా జనరల్ అసిస్టెంట్ గా జవ్వాజి అంజయ్య, జనరల్ కెప్టెన్ గా అగ్గి నాగరాజు, కెప్టెన్ లుగా జి.రమేష్(అథ్లెటిక్స్), నాగుల రాహుల్ (ఫుట్ బాల్), బి.సదానందం(హాకీ), యండి.హఫీజుద్దీన్(వాలీబాల్), మోరే సారయ్య(కబడ్డీ), ఏం.రాజేందర్(బాస్కెట్ బాల్), ఏ.లక్ష్మయ్య(బాల్ బాడ్మిం టన్), వి.సంపత్ కుమార్(క్రికెట్), పి.స్వామి(బాడీ బిల్డింగ్), కె.ఎల్. ఎన్.వి.ప్రసాద్(టేబుల్ టెన్నిస్), కె.వి.ఎన్.రెడ్డి(లాన్ టెన్నిస్), డి.శ్రీనివాస్ (క్యారమ్స్), బి.శంకర్(చెస్), బి.రాయమల్లు(స్విమ్మింగ్), టి.నారాయణ (కల్చరల్), ఉయ్యాల కుమారస్వామి(షటిల్), బి.మమత(ఉమెన్ రిప్రజెంటేటివ్) లను నియమించారు.

## గణనాధుని పోస్టర్ ను ఆవిష్కరించిన బీజేపీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ లో ని గణనాధుడి ని కమాన్ పూర్ బిజెపి మండల నాయకులు దర్శించుకున్నారు. చత్రపతి శివాజీ యువసేన వారు ముద్రించిన పోస్టర్ ను కమాన్ పూర్ బిజెపి మండల నాయకులు, చత్రపతి శివాజీ యువసేన నాయకులు కలిసి ఆవిష్కరించారు. గోకుల్ నగర్ వారికి పోస్టర్ ను అందించడం జరిగింది. ఈ పోస్టర్లను ప్రతి ఒక్క వినాయకుని దగ్గర అందించడం జరుగుతుందని ఛత్రపతి శివాజీ యువసేన నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సుతారి రాజేందర్ దంపతులు, బిజెపి మండల నాయకులు, చత్రపతి శివాజి యువసేన నాయకులు,గోకుల్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## మిర్యాల సేవలు ఘననీయం

### -మాజీ సర్పంచ్ లు పల్లె,అల్లం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకే ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సేవలు గణనీ యమని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్ప ంచ్ అల్లం పద్మ తిరుపతి అన్నారు. సెంటినరీ కాలనీ లోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను ఆదివారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్మికుల సంక్షేమం కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు బత్తుల రమేష్, అసం తిరుపతి, బోగే.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజయ్యకు ఘనంగా సన్మానం

**సూర్య రామడుగు**



రామడుగు పోలీస్టేషన్లో ఎస్సైగా విధు లు నిర్వహి స్తున్నజవ్వాజి రాజయ్య ఆదివారం పొందారు. పదవి విరమణ పొందిన ఎస్సై రాజయ్యకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై కే రాజు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో ఎస్సై కే రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షనర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

## - 5వ సారి జిల్లా అధ్యక్షుడుగా హరి ఆశోక్ కుమార్ ఎన్నిక ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టి.పి.సి.ఎ.రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామనితెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సీనియర్ సిటీజెన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో 5వ సారి హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రిటైర్డ్ జిల్లా అధికారి పబ్బా శివానందం ఎన్నికల అధికారిగా వ్యవహరించగా జిల్లా అధ్యక్షుడుగా హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారిగా గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడుగా బొల్లం విజయ్,



ఉపాధ్యక్షులుగా వెల్ముల ప్రకాష్ రావు, కె.సత్యనారాయణ,ఏ.విజయలక్ష్మి,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎం డి.యాకూబ్, బి.కరుణ,, సయ్యద్ యూసుఫ్,సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్, ఎం.డి.ఇక్బా ల్,కే.గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా 12 మంది వి.మురళీధర్, వి.దేవేందర్ రావు, ఎస్.దుబ్బేష్, కే.నారాయణ,కే ఎస్. గంగారెడ్డి,బి.న ర్సయ్య,జి.చంద్రయ్య,ఎ .వీరారెడ్డి,టి.బ్రహ్మయ్య,కే.సత్యనారాయణ, ఈ.రాములు, ఎన్.సంజీవ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికయిన కార్యవర్గ ప్రతినిధులకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రిటి.జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్,కోరుట్లఎ మ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ఫోన్ ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.టీ జీ ఈ.జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, రెవెన్యూ( ట్రెసా) జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ ఆధ్వర్యంలో వారి కార్యవర్గాలు,మాజీ మున్సిపల్ చైర్మన్ జీ .ఆర్.దేశాయ్,జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి,రాయికల్,ధర్మపురి,మల్యాల పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు బి.రాజేశ్వర్, పి.శివానందం,రాజ్ మోహన్,ఏనుగంటి రాములు,కండ్లే గంగాధర్, ఎం.డి.యాకూబ్, లు ఘనంగా సన్మానించారు.

## బిఆర్ఎస్ జెండాలను ఎగరేసిన వీర్ల వెంకటేశ్వరరావు..

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గోపాల్ రావు పేటలోని బస్టాండ్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ శ్రీ వీర్ల వెంకటేశ్వరరావు ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు మార్కొండ కిష్టారెడ్డితోటు మురళిమాజీ మార్కెట్ చైర్మన్ లు మామిడి తిరుపతిగంట్ల వెంకటరెడ్డి పూడూరు మల్లేశంమాజీ మండల అధ్యక్షులు జూపక కరుణాకర్ జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు వీర్ల సంజీవరావుమాజీ సర్పంచులుపంజాల జగన్ మోహన్ గౌడ్ చాడ శేఖర్ రెడ్డి, దాసరి రాజేందర్ రెడ్డి ఒంటెల వెంకటరమణ రెడ్డి, సైండ్ల కరుణాకర్ జూపాక మునిందర్, వీర్ల రవీందర్ రావు జవాజి శేఖర్ చిలుముల ప్రభాకర్,చాడా ప్రభాకర్ రెడ్డి జుట్టు లచ్చయ్యమాజీ ఎంపీటీసీలు ఏపూరి తిరుపతి గౌడ్ వంచ మహేందర్ రెడ్డి దాసరి అరుణ్ కానుకం కనకయ్య బుర్ర మల్లారెడ్డి,నాయకులు నాగి శేఖర్,సైండ్ల శ్రీనివాస్, లంక మల్లేశం, ద్యావ బాపు రెడ్డి, ఎడవల్లి మల్లేశం,కొడిమ్యాల రాజేశం,ఆరపెల్లి ప్రశాంత్, వేల్పుల హరి కృష్ణ,పర్శరాములు గౌడ్ చిరుత జగన్, చెన్నూరు శ్రీకాంత్ రెడ్డి, కిట్టు రెడ్డి, మీస లచ్చయ్య, బత్తిని తిరుపతి గౌడ్, పెసరి రాజమౌళి, మామిడి నరసయ్య, పెగడ శ్రీనివాస్,కలిగేటి ముడిందర్, బత్తిని శ్రీనివాస్, జాడి లక్ష్మణ్, ఎడవల్లి మల్లేశం,మచ్చ గంగయ్య, బండారి చరణ్,ఎండి సోహెల్,రాగం లచ్చయ్య, ముదుగంటి గోపాల్ రెడ్డి,చిమ్మల్ల శంకర్, గోనెపెల్లి మురళి,దర్శనల మునిందర్, మినుకూల తిరుపతి,వీరయ్య, కల్ల పల్లి కుమార్, తోడేటి శ్రీనివాస్, పిసారి అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## విఘ్నేశ్వర మండపంలో అన్నదానం కుంకుమ పూజలు

**సూర్య పెగడపల్లి**



పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో సంకిటి ఇసుగండ్ల కాలనీలోగణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీఆధ్వర్యంలో ఉదయం మహిళలచే కుంకుమ పూజలు పూజారి మురళి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరునికి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు యువకులు కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి ని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి ఇంటికి వెళ్లి జైపాల్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోరుట్ల టౌన్**



దూదేకుల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సమావేశమైన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా ఎం.డి .రహీం పాషా,కార్యదర్శిగా ఎం.డి అన్వర్, కోశాధి కారిగా మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖుద్దూస్ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రహీంపాషా మాట్లాడుతూ సంఘాభివృద్దికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం నూతన సభ్యులను సత్కరించారు.

## సైకిల్ రేస్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జాతీయ క్రీడల దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి సైకిల్ రేస్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేలో ఇండియా బాక్సింగ్ కోచ్ నవీన్ పాల్గొన్నారని జగిత్యాల జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెల్లడించారు.

## భవిష్యత్తులో ఏఐటీయూసీలో భారీ చేరికలు

**సూర్య జగిత్యాల అర్బన్**



ఏఐటీయూసి లో భవిష్యత్లో భారీ చేరుకలుంటాయని జగి త్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్ అన్నారు. జగిత్యాల జిల్లా లోని ఏఐటియుసి ఆధ్వర్యంలో పలు యూనియన్లకు చెందిన మహిళా నాయకురాళ్లు ఏఐటీయూసీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సాయి ఈశ్వర్ ఆధ్వర్యంలో టీఆర్ నగర్ వనిత, పద్మ,రాణి,తాటిపల్లి సెక్టార్ చెందిన నాయకురాళ్లు ఆదివారం ఏఐటీయూసీ లో చేరారు. ఈ సందర్భంగా వనిత, పద్మ రాణిలు మాట్లాడుతూ ఇకముందు ఎక్కువ సంఖ్యలో ఏఐటియుసిలో చేరుతారని తెలిపారు. రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో ఏఐటీయూసీలో చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భాగ్య, దయావతి, ఏఐటీయూసీ జగిత్యాల ఇంచార్జి వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింత కుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాటా డుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని, హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు అన్నారు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్షు ్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ %ఽ%చైర్మెన్ వద్ద గట్ల రాజన్న, వోద్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్రావు , వద్ద గట్ల శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్,రామ రాజు, హేమచంద్ర,ధనూరి సాయికృష్ణ, మల్లారెడ్డి , చెన్నూరి శ్రీధర్, నాగేశ్వర్ అర్చకులు చిలుకముక్కు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్న పలువురిని స్థానిక ఎస్సై గీత ఆదివారం ముందస్తు అరెస్ట్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ నగరంలో తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తల రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆశా కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్న వారిని నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నారనే సమాచారం మేరకు సారంగాపూర్ ఎస్సై గీత ఉదయం పూటనే ఆశ కార్యకర్తల ఇంటింటికి వెళ్లి ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆశా కార్యకర్తల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ కు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన చేయడాన్ని అణిచివేత ధోరణితో ముందస్తుగా అరెస్టు చేయడం చాలా బాధాకరమని ఆశ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు విశ్రమించేది లేదని రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేసి తమ సమస్యలను పరిష్కరించుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## స్వర్ణ పథక విజేతకు సన్మానం

**సూర్య కొత్తపల్లి**



కెనడాలోని విన్నిపెగ్‌లో ఇటీవల జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లో ఇండియా తరఫున ఆడి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణకు చెందిన చికితను నేడు కరీంనగర్ పద్మనాయక వెల్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం వెల్మ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాయక వెలమ సంఘం బాధ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత ఇంతటి గొప్ప విజయం సాధించడం మన తెలంగాణకే గర్వకారణం అన్నారు. విశ్వవేదికలపైన దేశ పతకాన్ని రెపరెపలాడిస్తున్న చికితను సన్మానించడం సంతోషంగా ఉంద న్నారు. భవిష్యత్తులో కూడా ఆమే మరిన్ని విజయాలు సాధించి. ఇటు రాష్ట్రానికి, అటు దేశానికి మంచి పేరు తీసుకురావాలని, తన భవిష్యత్తు చాలా బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెల్మ సంఘం బాధ్యులు జువాడి వేణుగోపాలరావు, చిటి ప్రకాష్ రావు, గంధ్ర సంపత్ రావు, బోయినిపల్లి భూపతి రావు, నిమ్మనేని భీమ్ రావు సుంకిశాల సంపత్ రావు, జూపల్లి మాధవరావు, జోగినిపల్లి రఘునందన్ రావు, చీటీ ప్రతాప్ రావు, మరియు వెలమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నాయకులు భీమా సాహెబ్,బోడా మోహన్ నాయక్ ,శివరాజ్‌ల హౌస్ అరెస్ట్

**సూర్య కొత్తపల్లి**



బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలని ఆదివాసీ నాయకులు సోయం బాపూరావు, తెల్లం వెంకటరావు సుప్రీంకోర్టులో కేసు వేసిన విషయం పై రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల నాయకులు,మేధావులు, న్యాయ నిపుణులతో ఈరోజు హైదరాబాదులో జరుగుతున్న చర్చ గోష్టి లో పాల్గొనడానికి కరీంనగర్ నుండి బయలుదేరినటి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్, జిల్లా అధ్యక్షుడు బోడ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు శివరాజులను హౌస్ అరెస్ట్ (గృహనిర్బంధం) చేసిన పోలీసులు ఈ సందర్భంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలనడం చట్ట విరుద్ధమని అన్నారు. రెండు తెగల మధ్య వైశ్యామ్యాలు పెంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రయత్నిస్తున్న ఆదివాసీ నాయకులు బాబురావు, తెల్ల వెంకటరావు లను అరెస్టు చేయాలని అన్నారు. బంజారా లంబాడీలను %ాక్ట్.చీ%: 108/1976 పార్లమెంట్లో చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చారని ఇది చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియ అని, దీనిపై రెచ్చగొట్టే చర్యలకు దిగడం సరైనది కాదన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని కోరారు దీనిపై రాష్ట్ర స్థాయిలో గిరిజన సంఘాల తరఫున ప్రభుత్వానికి త్వరలో కొన్ని సూచనలు కూడా చేస్తామని తెలిపారు. అక్రమ అరెస్టులను గిరిజనులు,ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

**- అతి పెద్ద మరో హామీ నెరవేర్చిన కాంగ్రెస్ -నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి**

**- నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు**

సూర్య కరీంనగర్

పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసిందని ఆయన అన్నారు.. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్లో సంబరాలు జరిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్, బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సు అడ్డుకున్నాయని నరేందర్ రెడ్డి ఆరోపించారు.బీసీలకు అసలైన న్యాయం



కాంగ్రెస్ తోనే సాధ్యమని, బిజెపి మాత్రం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు..బీసీ బిల్లు ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, దీంతో రాష్ట్రపతి దగ్గర అలాగే పెండింగ్లో ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం సుగమం అయిందని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టకుండా బీసీలకు న్యాయం చేసే అంశంలో బిజెపి బీఆర్ఎస్ తమతో కలిసి రావాలని కోరారు.బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు.బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని భవిష్యత్ తరాలు క్షమించవు అన్నారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిపిన సంబరాల కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సయ్యద్ ఖంరోద్దీన్,చర్ల పద్మ,కుర్ర పోచయ్య,శభాన మహమ్మద్, ఆస్థాపురం తిరుమల,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, మిరాజ్, షెహన్వా,చింతల కిషన్,చర్ల లింగయ్య భారీ, బషీర్, లింగమూర్తి,ఫహాద్,అజీం,తాళ్లపల్లి శ్రీకాంత్,అంజయ్య,సాయిరాం ఖలీల్,శిల్ప,సిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

సూర్య జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలో వర్తక సంఘం హాల్లో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే సుమారు 4000 సివిల్ క్రిమినల్ కేసులు కొనసాగుతున్నాయని అందరికీ అందుబాటులో ఉండేలా జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని ఉమ్మడిగా 30 మంది న్యాయవాదులు ఏకాభిప్రాయంతో తీర్మానం చేసారు సీనియర్ న్యాయవాది శేషాల సారంగ మృతికి సంతాపం వ్యక్తం చేశారు కోర్టు సాధన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏ బూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, కడార్ల సాంబమూర్తి, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, రావికంటి మధుబాబు, మొలుగూరి పద్మావతి, మ్యాదరి పద్మలత, జోష్ణ దేవి, సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, యంగల లింగమూర్తి, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా పల్లపు రాజశేఖర్**

సూర్య రామడుగు.



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో వడ్డెర కాలనీలో వడ్డెర యూత్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. యూత్ సభ్యులంతా కలిసి నూతన అధ్యక్షుడు పల్లపు రాజశేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పల్లపు రాజేష్ క్యాషియర్ పల్లపు గణేష్ సభ్యులుగా పల్లపు వెంకటేష్ లోకేష్ రాజకుమార్ సురేష్ నరేష్ శివరాత్రి వినయ్ అజయ్ గండికోట సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పల్లపు రాజశేఖర్ మాట్లాడుతూ తమ సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ, డా చిందం సునీతలకు**

## జాతీయ స్థాయి తెలుగు తేజం పురస్కార ప్రదానం

సూర్య కొత్తపల్లి



ఐ. ఎస్. ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో 31 వ తేదీన ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం లోని నరసరావుపేటలో తెలుగు భాష దినోత్సవం సందర్భ ంగా తెలుగు భాష, సంస్కృతి, వైభవం, సాహిత్యం పరిరక్షణకోసం విద్యార్థులలో, సాహిత్యం తెలుగు అభివృద్ధి కోసం విశేష సేవలను అంది స్తున్నందులకు గాను ఈ పురస్కారం శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కత్తి మండ ప్రతాప్ ఎమ్మెల్యే చెదలు వాడ అరవింద్ బాబు, గ్రంధాలయ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు జాతీయ మహిళా అ ధ్యక్షరాలు ఈశ్వరి భూషణంసంబేరి శాంతబాయిచేతుల మీదుగా పురస్కా రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కళా వేదిక జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గా చిందం సునీత ను శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా శ్రీ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ ను ప్రకటించారు. సాహితీ వేత్తలు దాస్యం సేనాధిపతి, అన్నవరం దేవేందర్, గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, స్వప్న కృష్ణ, రాజేశ్వరీ వైరాగ్యం ప్రభాకర్ తత్వది ప్రమోద్ కుమార్, గుండెటి రాజు అభిమానులు, శ్రేయోభిలాషులు, అభినందనలు తెలియజేశారు.

## నూతన కమిటీ నియామకం

సూర్య కరీంనగర్



చామనపల్లి నూతన యాదవ్స్ యూత్ అధ్యక్షులుగా మేరుగు ప్రవీణ్ యాదవ్,ఉపాధ్యక్షుడిగా జగ్గాని వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మేరుగు సాయితేజ యాదవ్,కోశాధికారిగా తుమ్మల రాజు కుమార్ యాదవ్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని పేర్కొన్నాడు. కార్యక్రమంలో అంజి, సతీష్, సాయికృష్ణ,శ్రీకాంత్, సాగర్,రాంచరణ్, యువరాజ్, భారత్, నిఖిల్,వంశీ,శేఖర్,రాకేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టే నేతలపై చర్యలు తీసుకోవాలి

సూర్య కరీంనగర్



ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావును వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని లంబాడీ జేఏసీ కన్వీనర్ భూక్యా తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు.1976 పార్లమెంట్ చట్టం ప్రకారం లంబాడీలు (బంజారా, సుగాలి) గిరిజన జాబితాలో చేర్చబడ్డారని గుర్తుచేస్తూ, రాజకీయ లాభం కోసం తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. లేకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

## మున్సిపల్ లీకేజీ వర్కర్స్‌కు న్యాయం చేస్తా

**- వెలిచాల రాజేందర్ రావు**

సూర్య కరీంనగర్



ఉద్యోగాలు కోల్పోయిన కరీంనగర్ మున్సిపల్ లీకేజీ కార్మికుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. కొత్తపల్లిలోని ప్రజా కార్యాలయంలో మాజీ లీకేజీ వర్కర్స్ తమ గోడును వెల్లబోసుకోగా, రాజేందర్ రావు స్పందిస్తూ న్యాయం జరిగేలా సిడిఎంఏ, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో చర్చిస్తానని భరోసా ఇచ్చారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సూర్య హుజురాబాద్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొడిగె సందీప్ కుటుం బానికి బాల్యమిత్రులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బొడిగె సందీప్ చదువుకోగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సందీప్ మృతి చెందాడు. కాగా సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మాన వతా దృక్పథంతో ఆదుకోవాలని కొందరు మిత్రులు ఆదివారం పిల్లలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని తండ్రి తిరుపతికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిసి శశి భూషణ్, చీకోటి వెంకట రమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

సూర్య హుజురాబాద్



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల హుజురాబాద్ హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడం గొప్ప విషయం అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిలకు న్యాయం చేశాడని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మాటలు తప్పని ప్రజలు గుర్తిస్తారని అన్నారు.

## నర్సింగాపూర్ లో గణపతి హెూమం, మహా అన్నదానం

సూర్య వీణవంక



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర భక్త మండలి ఆధ్వర్యంలో వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భం గా ప్రత్యేక పూజలు, గణప తి హెూమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు కట్కూరి దేవేందర్ రెడ్డి - ఆమని, కనవేన తిరుపతి - స్వర్ణలత లు హాజరై గ్రామస్తులతో కలిసి హెూమం పూజ లో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఇక్కడ వినాయక కమిటి సభ్యులు న్యాల సమ్మయ్య, కోమాల్, పోతారావేన రవీందర్, గిరావేనా సమ్మయ్య, కుమార్, శ్రీనివాస్ లు ఉన్నారు.

## వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం

సూర్య వీణవంక



వీణవంక మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వల్భాపూర్ గ్రామ శివాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాతలు కాసాని ప్రశాంత్ యాదవ్, బావు హరీష్ యాదవ్, పోతరవేనా సురేష్ యాదవ్ లు నిర్వహించారు. కాగా ప్రతి రోజు భక్తి శ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు.

# రక్షణ లేనప్పుడు అధికారులు ఉద్యోగులపై ఒత్తిడి పెంచవద్దు

## - గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## - ప్రమాద రహిత సంస్థగా సింగరేణి కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుంటాం

## - రక్షణే ప్రథమం...రక్షణే ఎల్లప్పుడు...రక్షణే చివరి వరకు

## - రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సీఎండీ నూనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి నూనావత్ బలరాం నాయక్ తెలియజేశారు. ఏంఎన్ఆర్ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చైర్మన్ మరియు ఎండి నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతి ఒక్కరు కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమైన విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వారి రక్షణ తప్పనిసరిగా సంస్థ చూసుకుంటుందని తెలియ జేశారు. ఈ సమావేశంలో గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి. నాణ్యమైన హెల్మెట్లు, బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు. కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటియుసి జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ , ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, ఇతర నాయకులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళలకు భూగర్భంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ టి.ఆర్. కన్నన్, ఇతర డి.జి.ఎం.ఎస్ . అధికారులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం సంస్థ డైరెక్టర్లు (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రు(పా) రక్షణ చర్యలపై ప్రసంగించారు. సమావేశంలో ముందుగా ఇటీవల పలు ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ రక్షణ నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(హైదరాబాద్)టి.ఆర్. కన్నన్ , డైరెక్టర్ (ఎలక్ట్రికల్ %డ% మెకానికల్) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ %డ% ప్రాజెక్ట్స్)కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పీపి %డ% డబ్ల్యూ)గౌతమ్ పొట్రు, ఎస్సీడబ్ల్యూయు ప్రెసిడెంట్ వి. సీతారామయ్య, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ బి. జనక్ ప్రసాద్, సియంఓఎఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్, హైదరాబాద్) అశోక్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్,హైదరాబాద్) ఉమేష్ యం సావర్కర్, ఎన్.నాగేశ్వర రావు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్), రాజ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్, హైదరాబాద్) ఎస్.ఆనంద వేల్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్, హైదరాబాద్) పి.కె. జైన్,కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సి.హెచ్. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (సిపిపి) మనోహర్, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) సుభాని, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ పరిసరాల్లోని ఓపెన్ స్లాబ్ నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్య నారాయణ స్వామి వ్రతం వంటి పూజలు నిర్వహించేందుకు అవసరమైన మార్పులు చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) శ్రీమతి ఎల్ రమాదేవి గారు ఈ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సూచనలు అందిస్తున్నారు. సంబంధిత అధికారులకు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## అనాథలైన ఆడబిడ్డలు

### - మూడేళ్ల క్రితం తల్లి మృతి - శనివారం తండ్రి మృతి

**సూర్య, మల్లాపూర్**

మూడేళ్ల క్రితం తల్లి, శనివారం రాత్రి తండ్రి మృతి చెందడంతో ఇద్దరు ఆడ బిడ్డలు అనాథలుగా మిగలిన ఘటన అందరిని కలచి వేసింది. మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన చందనగిరి రాజేష్,విజయ దంపతులకు ఇద్దరు కూతుళ్ళు భావన, నిఖిత లు ఉన్నారు. మూడేళ్ల క్రితం అనారోగ్యంతో విజయ మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్థులంతా కూతుళ్ల చదువు కి ఆటంకం కలగకూడదని తోచినంతగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గత కొంత కాలంగా తండ్రి రాజేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని చికిత్స నిమిత్తం గ్రామ స్తులు మళ్లీ ఆర్థిక సహాయం అందించారు కాని పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి సమయంలో రాజేష్ కూడా మృతి చెందాడు. కూతురు నిఖిత తన తండ్రి చితికి నిప్పు పెట్టిన హృదయ విదారక ఘటన చూసి బంధువులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. విధి ఆడిన వింత నాటకంలో తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయి అనాథలైన ఆడ బిడ్డలను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ప్రభుత్వ విప్ అభినందన

**సూర్య, వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. ఆదివారం ప్రాంతీయ ఆసుపత్రిలో 4 మోకాలు మార్పిడి ఆపరేషన్ల వైద్యులు దిగ్విజయంగా పూర్తి చేయడం పట్ల విప్ అభినందించారు. ఇప్పటి వరకు ప్రాంతీయ ఆసుపత్రిలో 48 మోకాలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయనీ, ఇంకా 100 మంది ఈ ఆపరేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఇకనుండి క్రమం తప్పకుండా మోకాలు మార్పిడి ఆపరేషన్లు చేయయాలని వైద్యులకు సూచించారు. ప్రజలందరు ప్రాంతీయ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్లకు చెందిన నడిమెట్ల శ్యామల కుమార్తె లావణ్యను 2010 లో గొల్లపల్లికి చెందిన ఎనగందుల భాస్కర్ కి ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు. ఈ క్రమంలో తమ కుమార్తె శారీ ఫంక్షన్ విషయంలో భార్య భర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో ఇట్టి విషయంపై లావణ్య బాధపడుతూ ఉండేదని, ఈ నెల 30 నా మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఇంట్లో బెడ్ రూమ్ తలుపు వేసి ఉండగా, పిల్లలు తన తండ్రికి చెప్పగా అతను వచ్చి బెడ్ రూమ్ పక్కన ఉన్న కిటికీ అద్దం పగలగొట్టి చూడగా లావణ్య సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. దీంతో పగిలిన అద్దం నుండి కర్ర సహాయంతో డోర్ తీసి లోపలికి వెళ్లి చూడగా ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే రాహుల్ రెడ్డి తెలిపారు.

## యూరియా కోసం క్యూ లైన్‌లో ఆధార్ కార్డులు.

### - ఇబ్బందులు పడుతున్న అన్నదాత

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలో సైతం యూరియా కష్టాలు తప్పడం లేదు. సారంగాపూర్ మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయం వద్ద ఆదివారం యూరియా వచ్చిందనే సమాచారం మేరకు ఉదయం పూటనే రైతులు ఆధార్ కార్డులను క్యూలైన్ లో ఉంచారు. అధికార యంత్రాంగం యూరియా కొరత లేదంటూనే రైతులకు కావలసిన యూరియా బస్తాలను సరఫరా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సారంగాపూర్ మండలంలోని సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు రేచపల్లి, కోనాపూర్, లక్ష్మీదేవి పల్లి గ్రామాల్లో సహకార కేంద్రాల్లో యూరియా విక్రయ కేంద్రాలు ఉన్నప్పటికీ రైతులకు కావలసిన యూరియా ఉన్నపటికీ యూరియా సరఫరా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో యూరియా కోసం లైన్ లో నిలుచున్న దాఖలు లేవనిమొదటిసారిగా లైన్ లో యూరియా కోసం గంటల తరబడి వేచి ఉన్నట్లు సాంబారి గంగాధర అనే రైతు వాపోయాడు. సింగిల్ విండో కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం లో కంటే ఈసారి యూరియా అధికంగా వచ్చిందని అన్నారు. ఈరోజు వచ్చిన యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు రేపు ఉదయం సైతం మరో 300 బస్తాలు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యువత భక్తితో పాటు సేవ భావాన్ని అలవర్చుకోవాలి

### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



యువత భక్తితో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని ఇటిక్యాల యువజన,కుల సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి,మండపం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం,అభివృద్ధి,శాంతి నెలకొనాలి" అని ఆకాంక్షించారు.యువజన సంఘాలు ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమ వాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు బాపురపు నరసయ్య, కొమ్ముల ఆదిరెడ్డి,బొడ్డం అంజిరెడ్డి,కడుకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్,సామల్ల వేణు,వాసం దిలీప్,దువ్వక రాజారెడ్డి,గుండేటి ఆనందం,కాశవేణి రాజేష్, యువజన, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసన్ని కల్గిస్తాయి

## - వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం లో చందుర్తి నాయకులు

**సూర్య చందుర్తి**

క్రీడలు మానసికొల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ను కలిగేలా చేస్తాయి అని చందుర్తి వివిధ పార్టీల నాయకులు అన్నారు.చందుర్తి మండలకేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం రోజున మై భారత్, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అన్ని గ్రామాల జట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ "యువకులు క్రీడల్లో రాణించాలని, ప్రతి యువకుడు శారీరక



దారుఢ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని, క్రీడలు కేవలం శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా కూడా క్రీడలు ప్రోత్సహిస్తాయని, ధూమపానానికి మద్యపానానికి యువకులందరూ దూరంగా ఉండాలని, మండలంలో క్రీడలకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన తమ వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులందరూకలిసి కార్యక్రమ నిర్వాహకుడు మెడిశెట్టి శ్రీహరి ని సన్మానించారు.మొదటి బహుమతి మల్యాల జట్టు, ద్వితీయ బహుమతి చందుర్తి గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొట్టే ప్రభాకర్, తిప్పని శ్రీనివాస్, మార్త సత్తయ్య, పొన్నాల శ్రీనివాస్, లింగాల మల్లయ్య, బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం, చిర్రం తిరుపతి, పొంచెట్టి రాకేష్, మార్త రాజు, గుగ్గిళ్ళ సాగర్, మెడిశెట్టి శ్రీహరి, వెంగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కాలనీలోని గణనాథుని పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని బంజారా కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గణానాతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,పుప్పాల ప్రభాకర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి,డబ్బా రాజేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండపల్కల గ్రామ మల్లన్న ఆలయానికి ఎంపీ నిధులతో బోరు మంజూరు

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు మండలం కొండపలకల గ్రామంలోని మల్లన్న గుడి ఆవరణలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి అభ్యర్థన మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో బోర్ మంజూరు కాగా బోర్ వేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బోర్ వేసిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం గ్రామాలలో తాగునీరు,ఆలయాల్లో నీటి సౌకర్యం కొరకు బోర్లు, సిసి రోడ్లు,నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీ నిధులతో బోర్లు వేయడం తోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎంపీనిధులతో చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలు ఎంపీ దృష్టికి రాగానే తక్షణమే పరిష్కరిస్తూ అవసరమైన మేరా ఎంపీ నిధులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మంజూరు చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్ గౌడ్, రావుల శంకరాచారి మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, మండల ఉపాధ్యక్షుడు శ్రీరామ్ కుమార్ యాదవ్,బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, శాతరాజు శ్రీనివాస్,వెంకటేష్, గాజుల రాజు,యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్,సభ్యులు భూస రవి,బుస ఐలయ్య,తదితరులు ఉన్నారు.



## విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని రథాలపంపు, ఎల్ఐసి కాలనీలో గల" విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్" ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి పర్యావరణానికి పరిరక్షణగా మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్నమన్నారు.ఇందులో భాగంగా ఆదివారం రోజు విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ప్రముఖ వైద్యులు, జర్నలిస్టులు,ప్రభుత్వ అధికారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ... సర్వ విఘ్నా ల అధిపతి విఘ్నేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆకాంక్షిం చారు. గత 10 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు నిర్వహించే పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని యూత్ సభ్యులు పేర్కొన్నారు.మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కటకం రవితేజ,శికారి సుబ్బు,చిప్ప వికాస్,పెండం వంశీ,కుదేల రక్షిత్,హనుమండ్ల మనోజ్,గుర్రాల కౌశిక్,మచ్చ హేమంత్, జయంత్ రెడ్డి,గాండ్ల వరుణ్,కొక్కుల సుమిత్,గౌతం తదితరులుపాల్గొన్నారు.

## మా భూములు లాగుకోవ్వొద్దని అధికారులను వేడుకున్న దళిత కుటుంబాలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం తమ భూములను ప్రభుత్వం తీసుకోవద్దని అధికారులను వేడుకున్నారు. దాదాపు 70సంవత్సరాలనుండి అదే భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసి జీవనం సాగిస్తున్నామని మాకు అదే భూమిపై పట్టా పాస్ బుక్ ఉండని దానిపై లోన్ లు కూడా తీసుకున్నామని అన్నారు తమకి ఆ భూమి తప్పు వేరే భూమి లేదని ఆవేదన వ్యకం చేశారు,నిన్న మండల రెవిన్యూ అధికారులు ప్రభుత్వ కార్యాలయం కోసం మీ భూమికి తీసుకుంటున్నాం అనడంతో షాక్ అయ్యమని అన్నారు .ఆ భూమిలో నిరుపేద దళితకుటుంబలమైన మా భూములు తీసుకోవ్వొద్దని జిల్లా కలెక్టర్ మీడియా ద్వారా కోరుకున్నారు. ప్రభుత్వం ఈ భూములు తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డునా పడుతా యని మాకు చావే చరణ్యం అని అన్నారు. కావున అధికారులు పునరా లోచన చెయ్యాలని జిల్లా కలెక్టర్ తమను న్యాయం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిగే గంగవ్వ,యాస యాకోబ్,మునిగే పోచయ్య, మునిగే లచ్చవ్వ,మునిగే దేవవ్వ,మునిగే శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రణీత

**సూర్య, జమ్మికుంట రూరల్**



బోధన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రారంభించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం జరిగింది. దాంట్లో భాగంగా జమ్మికుంట మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ లో పి. ప్రణీత 6వ తరగతి జెడ్పీ హెచ్ఎస్ మడిపల్లి పాఠశాల నుండి జిల్లా స్థాయిలో జరిగే హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కి సెలెక్ట్ కావడం జరిగింది. మడిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రణీతను అభినందించారు.

## ముహమ్మద్ ముసబ్ కు మిల్లత్ అవార్డు ప్రదానోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని రూబీ ఫంక్షన్ హాల్లో అధ్యక్షుడు మిల్లత్ ఇస్లామియా అబ్దుల్ బారి అధ్యక్షతన ఎమిరేట్ మిల్లత్ ఇస్లామియా ఆధ్వర్యంలో మిల్లత్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సియాసత్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్,మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో,పదవ తరగతి,ఇంటర్మీడియట్,డిగ్రీ, లాసెట్ లలో మంచి మార్కులు పొందిన విద్యార్థులకు అమీర్ అలీ ఖాన్,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అవార్డులు, పతకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన రిపోర్టర్ ముసవ్వీర్ కుమారుడు ముహమ్మద్ ముసాబ్ లాసేట్ పరీక్షలో 57వ ర్యాంకు సాధించాడు.సియాసత్ ఎడిటర్ అమీర్ అలీఖాన్ చేతుల మీదుగా ముసబ్ కు అవార్డు,పతకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ముహమ్మద్ ముబిన్ పాషా,సలీం ఫరూఖీ తదితరులు పాల్గొన్నారు

## బోయినపల్లి నూతన ఎస్ ఐ రమాకాంత్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

**సూర్య బోయినపల్లి**



ఇటీవల బోయినపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమాకాంత్ ను బోయినపల్లి ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి పిట్టల మోహన్, నాయకులు బోయిని మల్లేశం, నల్లమోహన్, బోయిని పరుశరాం, గుంటి జలంధర్, మెరుపుల జలంధర్, గంగిపల్లి మొండయ్య,గుంటి తిరుపతి, నక్క శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## వేములవాడ ఆసుపత్రిలో మోకాలు మార్పిడి ఆపరేషన్లు

**సూర్య, వేములవాడ**

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో నాలుగు మోకాలు మార్పిడి ఆపరేషన్లు దిగ్విజయంగా పూర్తి చేశారు. ఇప్పటివరకు 48 మోకాలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. వేములవాడ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆపరేషన్ల కోసం వేములవాడకు వస్తున్నారు. ఇంకా దాదాపు 100 మంది దాకా ఆపరేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇకనుండి క్రమం తప్పకుండా ప్రతివారం మోకాలు మార్పిడి ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ అధికారులతో సంప్రదించి, ఈ ఆపరేషన్లు అవ్వడానికి విశేష కృషి చేశారు. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా చేస్తున్నారు. స్కానింగ్ కూడా పునరుద్ధింప చేసినట్లు ప్రస్తుతం సిటీ స్కాన్ సేవలు, అల్ట్రా సౌండ్స్ సేవలు, ఎక్స్ రే సేవలు, అన్ని రకాల రక్త పరీక్షలు, కంటి ఆపరేషన్లు, సాధారణ శస్త్ర చికిత్సలు, గర్భిణీలకు సాధారణ కాన్పులు, ఆపరేషన్ లు, గర్భసంచి ఆపరేషన్లు, ఆర్థోపెడిక్ ఆపరేషన్లు అన్ని రకాల వైద్య సేవలు అంద జేస్తున్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ పేర్కొన్నారు.



# నియోజకవర్గంలోని పలు సమస్యలను
# అసెంబ్లీలో మాట్లాడిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**సూర్య, కోరుట్ల టౌన్.**

అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గంలోని పలు సమస్యలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ప్రస్తావిస్తూ ఆదివారం నుండి ఆరోగ్య శ్రీ సేవలు ఆగిపోయాయాని అది బాధాకరమని తెలిపారు.ఎన్నికలప్పుడు ఆరోగ్యశ్రీ ని ఐదు లక్షల నుండి పది లక్షలు చేస్తామని గొప్పలు చెప్పారని కనీసం ఇప్పుడు బిల్లులు కూడా ఇవ్వట్లేదని తెలిపారు.ఆరోగ్య శాఖ మంత్రి నాకు పూర్తి మద్దతిస్తున్నారని మరి ఎందుకు పనులు జరగట్లేదో అర్థం అవ్వట్లేదని తెలిపారు.ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టేబులేషన్ యాక్ట్ గురించి మాట్లాడుతున్నామని ప్రైవేట్ మెడికల్ ట్రీట్మెంట్స్ ఇవ్వడం మానేసిన తర్వాత దాని గురించి ఏం మాట్లాడాలని కనీసం వాళ్ళ బిల్లులు ఇవ్వట్లేదని హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయనప్పుడు ఇవెందుకు మాట్లాడటమని తెలిపారు. మా కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి, కోరుట్ల హాస్పిటల్స్ సమస్యలు ఎన్నిసార్లు మాట్లాడిన ఒక్కటి కూడా నెరవేరలేదని ఇదే సమస్య నేను మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టినప్పటి నుండి చెప్పిన 22నెలలు గడుస్తున్న కనీసం పట్టించుకోవట్లేదని తెలిపారు.మంచం పట్టిన మాన్యం అని చిన్న వయసులో చూశానని మళ్లీ ఇలాంటి న్యూస్ చూడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.మెట్ పల్లి హాస్పిటల్ గురించి ఆరోగ్యశాఖ మంత్రికి తెలుపగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి యాక్షన్ తీసుకోమని 75% పూర్తయిందని వెంటనే బిల్లులు అందించి మిగతా పనులు పూర్తి చేయాలని చూడలని నా ముందే ఫోన్ చేశారని తెలిపారు.మూడు నాలుగు సార్లు ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి ఇదే విషయం వివరించగా మూడు నాలుగు సార్లు మంత్రి రెస్పాన్స్ అయి సంబంధిత అధికారులకు తెలిపారని కనీసం ఇప్పటికీ ఒక ఇటుక పెళ్ల కూడా పేర్చలేదని ఏం జరుగుతుందో తెలుసుకోవాలని తెలిపారు.స్పీకర్ కూడా ఈ విషయం గురించి ఆలోచించి సంబంధిత అధికారులకు ఫైనాన్స్ మినిస్టర్ కి తెలియజేయాలన్నారు.ఆశా వర్కర్ల జీతం గురించి మాట్లాడుతూ మేము గవర్నమెంట్ లో ఉన్నప్పుడు 2500 ఉన్న జీతాన్ని పదివేల రూపాయలు



చేశామని మీరు 18,000 చేస్తామని చెప్పి చేయట్లేదని గ్రౌండ్లో ఏ వర్క్ అయిన ఆశ వర్కర్ల మీద ఆధారపడి ఉంటుందని ఫీవర్ విజిట్ ఫీల్డ్ విజిట్స్ అన్ని వాళ్లే చేస్తున్నారు దయచేసి వెంటనే వారికి జీతాలు పెంచాలని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని కంటిన్యూ చేయాలని ఆశ వర్కర్లకు జీతాలు వెంటనే పెంచాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మందులు కూడా లేవని మారుతున్న వాతావరణ పరిస్థితుల బట్టి వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని దానికి కనీసం సరిపడా మందులు హాస్పిటల్లో ఉంచాలని తెలిపారు.కోరుట్ల హాస్పిటల్ ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్న హాస్పిటల్ ఖాళీగా ఉందని కనీసం ఒక్క స్టాప్ కూడా నియమించలేరని తెలిపారు. దాని గురించి చాలా సార్లు చెప్పిన ఈ విషయాన్ని పట్టించుకోవట్లేదని మళ్లీ ఒక్కసారి చెబుతున్నానని హాస్పిటల్ లో స్టాఫ్ ను వెంటనే రిక్రూట్ చేయాలని తెలిపారు.ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారు. కాబట్టి ప్రభుత్వ ఆస్పత్రులను బలపరుచుకోవాలని తెలిపారు.

## లోలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

**- తెగిపోయిన రోడ్డును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర-రామలక్ష్మణపల్లి మధ్య లోలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు తెగిపోయిన పదిర-రామలక్ష్మణపల్లి రోడ్డు కాజ్ వే మధ్య తెగిపోయిన రోడ్డుని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్ కే సాబేరా బేగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం నుండి ముస్తాబాద్ మండలానికి నేరుగా ఉన్న ఈ రోడ్డు తెగిపోవడం మూలంగా ప్రజలకు ఏర్పడిన ఇబ్బంది గురించి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి ఈ ఈ దీనిపై ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించడం జరిగిందన్నారు. నాలుగు రోజులలో తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి పని ప్రారంభమవుతుందని తెలిపారు. అదే విధంగా రానున్న కాలంలో ఇలాంటి ఇబ్బందులు మరోమారు పునరావృతం కాకుండా లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, నాయకులు చెన్ని బాబు, చెరుకు ఎల్లయ్య, పందిర్ల శ్రీనివాస్, మిండేటి శ్రీనివాస్, సురేందర్, గోపాల్, బండారి బాల్ రెడ్డి, కల్లూరు బాపురెడ్డి, గంట బుచ్చగౌడ్, కంచర్ల శ్రీనివాస్, లాల్ మొహమ్మద్, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాదానికి చేయూత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో పలు వినాయక మండపాలను బిజెపి జిల్లా నాయకులు దొంతిసారపు సంపత్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఘననాతుడిని వేడుకున్నట్లు సంపత్ తెలిపారు.అలాగే గ్రామంలో ఉన్న అన్ని మంటపాలలో అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

## రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**సూర్య, ధర్మపురి:**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ దివంగత మాతృమూర్తిపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీహార్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓట్ చోరీ యాత్ర " ఓటర్ అధికారి యాత్ర " లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దివంగత మాతృమూర్తిపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ధర్మపురి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మపురి బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జరాపు లవన్, ధర్మపురి అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, సీనియర్ నాయకులు పోగుల గుండయ్య, స్తంభంకాడి శ్యాం, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, కామెర ప్రభాకర్, సంగి మాధవ్, ఉపాధ్యక్షులు వెలగందుల ప్రణీత్, ఓడేటి అంజన్న, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, కాశెట్టి హరీష్, మండలోజీ సూరజ్, ఆప్పం శ్రీనివాస్, ఉయ్యాల వెంకటేష్, ఉయ్యాల శివ కృష్ణ,పాకాల గణేష్, ఉయ్యాల సురేష్,అబ్బూరి మనోజ్, కాసారపు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ముగ్గురు శ్రీనివాస్‌లకు ఘన సన్మానం

**జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలో తెలంగాణ శ్రీనివాస సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ పోలీస్ అవార్డు గ్రహీత ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్, సంస్కృతంలో పీహెచ్‌డీ పట్టా పొందిన గుండి శ్రీనివాస్, తెలుగు ఓరియెంటల్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన రాపర్తి శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో సంస్థ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని అనేక మంది శ్రీనివాస్ మిత్రులు పాల్గొన్నారు.

## ఏజీఎంగా మచ్చగిరి నరేందర్ కి పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ బెల్లంపల్లి డివిజన్ ఖైరిగూడ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మచ్చగిరి నరేందర్ కు పదోన్నతి కల్పించారు. డిజిఎం గా ఉన్న ఇతనికి ఎజిఎం గా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్ డివిజన్ లో డిజిఎం గా పనిచేస్తున్న ఎన్.సత్యనారాయణ కి ఎజిఎం గా పదోన్నతి కల్పించారు. ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నాగుల శిరీష కు డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ గా పదోన్నతి కల్పించారు. అదే విధంగా పలు విభాగాల్లో పనిచేసే అధికారులకు పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా లింగార్చన

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లి అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా లింగార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించారు. వేములవాడ రుత్వికులచే 108 లింగాలకు ప్రాణ ప్రతిష్ట చేసి అభిషేకాలు, మహా నైవేద్యం, హారతి ఘనంగా నిర్వహించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విశేషంగా పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అబాగ్యుల అనాథ వృద్ధశ్రమంలో ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ (ఎర్రగడ్డ ) సభ్యులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఆశ వర్కర్స్ ముందస్తు అరెస్టు

**సూర్య, కరీంనగర్**



ఆశ వర్కర్స్ కనీస వేతనం డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొనడానికి వెళ్తున్నారన్న సమాచారంతో, శాంతిభద్రతల విఘాతం జరగకుండా ఆదివారం ముందస్తు అరెస్టులు చేపట్టామని కరీంనగర్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మట్టి వినాయక మండప నిర్వాహకులకు ప్రశంసా పత్రం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజిస్తున్న మండప నిర్వాహకులకు ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అభినందన ప్రశంసాపత్రాలను నిర్వాహకులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నందుకు మండప నిర్వహణ కమిటీకి అభినందనలు తెలియజేశారు. సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ లో గణేష్ మండపం, పట్టణంలోని మెహర్ నగర్ అసోసియేషన్ కమిటీ కి పర్యావరణహిత గణపతిని పూజిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారపు వేణుగోపాల్,బూర సతీష్,మేనేనీ హరీష్,ఎల్దండి సాయి కృష్ణ,నీలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం లో హనుమాన్ ఆలయం వద్ద లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.అర్చకులు మణి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుకున్నారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విశ్రాంత లేబర్ అధికారి పులి గోవర్ధన్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. దేశానికి అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పించి సమగ్ర



సమతుల్యం ఏర్పారిచారని కొనియాడారు. చరిత్రలో గమనిస్తే ఛత్రపతి శివరాజ్ మహారాజ్ లౌకిక రాజ్య స్థాపనకు కృషి చేసారని అన్నారు. అన్ని మతాలను ఆదరించి తన రాజ్యంలో గొప్ప సంప్రదాయం కొనసాగించారన్నారు. ఆయన ముని మనవడు . సాహుజీ మహారాజ్ 1902 సంవత్సర%శీ%లో తన ఆస్థానంలో బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో స్థానం కలిపించారు. అలా రిజర్వేషన్స్ కోసం పునాది వేసిన వారీగా చెప్పుకోవాలి అని అన్నారు. ఆయన ఆర్థిక చేయూతతో అంబేద్కర్ విదేశాల్లో చదువుకుని మేధావి అయ్యారు. అలా సాహుమహారాజ్ రిజర్వేషన్స్ ఖ్యాతిని స్మరించుకొని కాన్షిరాం శతజయంతి ఉత్సవం నిర్వించారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమం లో మద్దెల నారాయణ, కాయితి శ్రీనివాస్, కంటె అంజయ్య, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు పత్రిక, బొట్ల విజయ్ రతన్, నల్ల సురేష్, సంకె మహేష్, దాసరి లచ్చయ్య, బొల్లం ప్రభాకర్, బొల్లం రమేష్, కాయితీ కిషన్, దాసండ్ల కమలాకర్, మ్యాదరి శ్రీహరి, పలిగిరి రాజేందర్,సుంకరిపెల్లి అశోక్,మర్రిపెల్లి శ్రీనివాస్ ,తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదు

**- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి బిఆర్ఎస్ నేతలకు కనిపించడం లేదని, 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న తమ నేత వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక విపరీత ఆరోపణలు చేస్తున్నారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఆదివారం వేములవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు పుల్కం రాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్గా కూడా గెలుపొందని వ్యక్తులు చవకబారు ఆరోపణలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. వేములవాడలో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న గులాబీ నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకోమని పేర్కొన్నారు.

## గణనాథునికి 60 రకాల పిండి వంటలు నైవేద్యం

**సూర్య, బోయినపల్లి..**

మండలంలో ని తడగొండలో ఆదివారం శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా



గణపతి మండపంలో 60 రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి గణపతి సన్నిధిలో పాల్గొన్నారు. శ్రీ గణేష్ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన వీర్ల వెంకటేశ్వరరావు.

**సూర్య రామడుగు**

రామడుగు మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బూత్కూరి సురేష్ తండ్రి భూత్కూరి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు హాజరై సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు జూపాక కరుణాకర్ మాజీ సర్పంచులు ఒంటెల వెంకటరమణ రెడ్డిదాసరి రాజేందర్ రెడ్డి చాడ ప్రభాకర్ రెడ్డి, తదితరు నాయకులు ఉన్నారు.

## తెలుగు తేజం అవార్డు అందుకున్న యువకవి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ పరిధిలోని బాకూరు పల్లికి చెందిన యువ కవి కట్ల శ్రీనివాస్ ప్రతిష్టాత్మకమైన తెలుగు తేజం అవార్డును అందుకున్నారు. ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో భువనచంద్ర హాలులో ఏర్పాటు చేసిన తెలుగు తేజం ప్రతిభా పురస్కారాలను అందించారు. తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న ప్రతిభావంతులకు ప్రధానం చేసారు. యువ కవి శ్రీనివాస్ రాసిన రచనలు సమాజానికి చైతన్యాన్ని పెంపోందించే విధంగా ఉన్నందున ఈ అవార్డును అందించామని సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం,కార్యదర్శి పార్థసారధిలకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డును అందుకున్న శ్రీనివాస్ ను గ్రామ మాజీ సర్పంచ్ పడిగెల రవీందర్, ఎంపీటీసి, జడ్పిటిసిలు, వివిధ నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

## గ్రామాల్లో గాజుల సందడి.అలరించిన ఆట పాటలు

**సూర్య,రాయికల్**

గ్రామాల్లో పల్లె సంస్కృతిని ప్రతిబింబించేల గాజుల పండుగ సందడి మహిళలు ఘనంగా నిర్వహించారు.రాయికల్ మండలంలోని రామాజీపేట



గ్రామంలో మహిళలు అందరు కలిసి పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా గాజుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు గాజులు వేసుకొని సంస్కృతి ప్రతిబింబించేలా పసుపు కుంకుమలు అందించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పల్లెల్లో ఉండే పాతకాలపు ఆటలతో కనివిందు చేస్తూ, ఉల్లాసంగా ఉత్సాహభరితంగా గడిపారు.చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు ఒకరికొకరు గాజులు వేసుకొని పల్లె సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. పల్లెల్లో ఉండే కబడ్డీ కోకో బతుకమ్మ ఆటపాటలు

## లింగంపేటలో బిజెపి కార్యకర్తల సమావేశం.

**సూర్య, చందుర్తి.**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిల విజేందర్ సూచన మేరకు చందుర్తి మండల యువ మోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్



గ్రామ అధ్యక్షులు వెంకటేశం సమక్షంలో 114, 115 బూతుల బిజెపి కార్యకర్తల సమావేశము ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త బిజెపి బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. లింగంపేట బిజెపి కార్యకర్తల అభిప్రాయమేరకు 114 బూతు అధ్యక్షునిగా గ్రామ సీనియర్ నాయకులు జలగం శ్రీనివాసును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మద్ శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలి

**- సారంగాపూర్ ఎస్ఐ గీత**

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని సారంగాపూర్ ఎస్సై గీతా అన్నారు. సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో ఎట్ కానిస్టేబుల్ గా



విధులు నిర్వహిస్తున్న అహ్మద్ ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయనకు పూలమాలవేసి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జీవిత మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ గా గత 35 సంవత్సరాలుగా పోలీస్ ఉద్యోగంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు కోనల రామచంద్ర రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశాది హరీష్, చేకుట శేఖర్ యాదవ్,సత్యనారాయణ రెడ్డి,కక్కు గంగారాం పోలీస్ సిబ్బంది నవీన్, స్వర్ణలత, సురేష్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రైమ్ పై అవగాహన

**సూర్యకోనరావుపేట**

సైబర్ నేరగాళ్లు సాంకేతికత ను వినియోగించి డిజిటల్ క్రైమ్ కు పాల్పడుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి



సూచించారు. ఆదివారం కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లిలో పోలీస్ మీకోసం లో భాగంగా డిజిటల్, సైబర్ క్రైమ్, 100 డయల్, రోడ్డు భద్రతా నియమాలు, సోషల్ మీడియా వినియోగం పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్స్ వినియోగించేవారు ఏపీకే లింక్స్ ను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులో మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిఐడి పోలీసులమని చెప్పి ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని వాటిని కొన్ని నమ్మవద్దని ఏదైనా ఉంటే పోలీసులకు కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సోషల్ మీడియా వినియోగంలో అసభ్యకర పోస్టులు, అలాంటివి పోస్ట్ చేయవద్దని సూచించారు. ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజశేఖర్, నరేష్, తదితరులు ఉన్నారు.

## వాట్సాప్ గ్రూప్ లో మత విద్వేషకర పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య కోనరావుపేట**

వాట్సాప్ గ్రూప్ లో మతపరమైన విద్వేషకర పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన కురుకుంట్ల శ్రీనివాస్ అనే వ్యక్తి కోనరావుపేట మండల సమాచారం అనే వాట్సాప్ గ్రూప్ లో హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మతపర విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, హిందూ దేవుళ్ళ పై అసభ్యకరమైన పోస్టులు పెట్టడంతో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఎవరైనా వాట్సాప్ గ్రూపులో అనుచిత వ్యాఖ్యలు, ఇతర మతస్తుల నమ్మకాలను హేళన చేసే విధంగా,మత విద్వేషాలు ప్రేరేపించే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు

**సూర్య కోనరావుపేట**

రైతులకు సరిపడా యూరియా అందించడం లేదని కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ప్రధాన రహదారిపై రైతులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు.



యూరియా లేక తమ పంటలు పాడవుతున్నాయని, దీంతో దిగుబడి రాక రైతులకు ఆత్మహత్య శరణ్యమని రైతులు వాపోయారు. ప్రైవేట్ వ్యాపారులకు యూరియాను సరఫరా ఎలా చేస్తున్నారని, సొసైటీలకు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. అగ్రికల్చర్ సిబ్బంది , ఎస్సై రైతులకు యూరియా సరఫరాపై వివరించి రెండు రోజుల్లో వచ్చేలా చూస్తామని చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు.

# బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలలో 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలలో 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పుడు ప్రభుత్వాలకు బీసీలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా బీసీలు అభివృద్ధి చెందరని, ఎంపీ, ఎమ్మెల్యే చట్టసభల్లో వారికి 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ, దేశంలో 52 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పిస్తే ఖచ్చితంగా వారు అభివృద్ధి చెందే" అవకాశం ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం అనేది ఒక బూటకం నాటకం అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వీర్యం చేస్తున్నాయో మనం చూస్తూనే ఉన్నాం కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాదు ఎంపీ ఎమ్మెల్యే చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని



డిమాండ్ చేశారు. ఈ దేశంలో భారత రాజ్యాంగమే మేనిఫెస్టో గా నడుస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అని, రాజ్యాంగం అమలు చేస్తే అన్ని వర్గాల్లోని ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాబట్టి రాజ్యాంగాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# 24 గంటల్లో గర్భిణీ మహిళను హత్య చేసిన నిందితుల అరెస్ట్

### - హుజరాబాద్ ఇంచార్జ్ ఏసిపి శ్రీనివాస్ జి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన ముద్ర బోయిన రాములు (40) కథలు చెప్పుకుంటూ జీవిస్తాడు. 20 సంవత్సరాల క్రితము రాములకు కనగర్తికి చెందిన రేణుక (38) తో వివాహము జరగగా వారికి అభిలాష్ (21), బన్నీ తేజ(19) అను ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు అప్పుడప్పుడు వరంగల్ వెళ్లి వస్తున్న క్రమంలో అక్కడే ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న చిగురు మామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన పెళ్లయి భర్తతో వేరుగా ఉంటున్న ఎస్సి కులానికి చెందిన, ముద్ర బోయిన తిరుమల(32) తో పరిచయం పెరిగి 8 సంవత్సరాల క్రితం ఆమెను తనకు మొదట పెళ్లి అయిన విషయం దాచి తిరుమలను రెండవ వివాహం చేసుకొని టేకుర్తిలో వేరు కాపురం పెట్టారు. ఈ క్రమంలో రాములు మొదటి భార్య, కొడుకులు ఆమెపై కక్ష పెంచుకుని తరచూ గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో తిరుమల గర్భవతి అయి ప్రస్తుతం ఏడు నెలల గర్భవతిగా ఉంది. మొదటినుండి తిరుమలకు గర్భం రావడం ఇష్టం లేని రాములు, అప్పటికే ఆమెపై కక్ష పెట్టుకున్న మొదటి భార్య, ఆమె కుమారులు తిరుమలను ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకుని రాములు చిన్న కుమారుడైన బన్నీ తేజను తిరుమలలో చంపడానికి ప్రేరేపించి అదును చూసి ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ముందుగానే ఆన్లైన్లో కొనుక్కున్న కత్తితో బన్నీ తేజను పంపించి ఆమెను విచక్షణారహితంగా గొంతు కోసి, కత్తితో పొడిచి చంపేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న ఇల్లందకుంట పోలీసులు, హుజురాబాద్ ఇన్చార్జి ఏసిపి శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో పారిపోతున్న నిందితులను పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరు పరచడం అయినదని, ఈ కేసును నేరం జరిగిన తర్వాత అతి తక్కువ సమయంలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న జమ్మికుంట రూరల్ సీఐ కే లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ లను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ, హుజురాబాద్ రూరల్ సిఐలు రామకృష్ణ, పులి వెంకటే, వీణవంక సైదాపూర్ ఎస్సైలు ఏ తిరుపతి, సిహెచ్ తిరుపతిలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రధాన అర్చకుడికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు.

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక లక్ష్మీ నరసింహ చార్యులు ఆదివారం పదవీ విరమణ చేశారు. 40 ఏళ్ళు సుధీర్ఘ కాలం ఆలయంలో అర్చకుడిగా సేవలందిం చారు. ఆయన సేవలను కొనియాడుతూ ఆలయ ఆవరణలో ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. లక్ష్మీ నరసింహ చార్యులు దంపతులను సి ఐ ప్రవీణ్ కుమార్, ఆలయ ఈఓ శంకర్, అర్చకులు శ్రీకాంతాచార్యులు, రామాచార్యులు, పాలకవర్గం చైర్మన్, సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపి, శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలకు విరాళం

**సూర్య కొడిమ్యాల**

మండలంలోని మండలం నాచుపల్లి గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాలకు ఫిట్టింగ్ కోసం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ ఆదివారం మూడువేల రూపాయలు విరాళం అందజేశారు అనంతరం కొడిమ్యాల ఎస్ఐ సందీప్ ను పద్మశాలి సంఘ నాయకులు శాలువాతో సన్మానించారు సన్మానించరు. ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుల సభ్యులు గంగాధర్ గోపి మదయ మురళి మోహన్ చంద్రమౌళి దేవరాజం గణేష్ లక్ష్మీరాజం గంగాధర్ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యా....!! నన్ను నా పిల్లల నుండి కాపాడండి

### - పోలీసులకు మొరపెట్టుకున్న తల్లి

**సూర్య, హుజురాబాద్.**



కన్న తల్లి నైన నన్ను చూడకుండా, బూతులు తిడుతూ, కొడుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారు... నన్ను నా కన్న బిడ్డల పెట్టే బాధలనుండి కాపాడాలని వృద్ధ తల్లి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి పోలీసులకు మొరపెట్టుకుంది... వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లికి చెందిన శనిగరపు లక్ష్మి (80) అనే వృద్ధురాలు తన ముగ్గురు కుమారులు తనను పోషించక ఇబ్బందులు పెడుతున్నారని ఆదివారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో పిల్లలపై ఫిర్యాదు చేసింది. తన భర్త కనకమల్లు మృతి చెందాడని ముగ్గురు పిల్లలు సారయ్య శంకరయ్య సదయ్యలు తనకు తిండి పెట్టడం లేదని తిడుతూ కొడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆదివారం తన చిన్న కుమారుడు సదయ్య తిట్టి కొట్టి నన్ను చంపుతానని బెదిరించాడని బయటకు రాకుండా ఇంట్లోనే ఉంచాడని, పది సంవత్సరాలుగా తనను ముగ్గురు పిల్లలు మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వృద్ధురాలు అయిన తనను కన్న బిడ్డలు పెట్టే బాధలను నుండి కాపాడాలని వారిని పిలిపించి విచారించి న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో విజ్ఞప్తి చేసింది.

# హుజురాబాద్ ఎంజెపిలో ఎలుకల కలకలం

### - ఇద్దరికి ఎలుకల కాటు

**సూర్య, హుజురాబాద్.**





హుజురాబాద్ పట్టణ శివారులోని కెసి క్యాంపులో గల ఎం జె పి బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకలు ఇద్దరి బాలికలను కలిసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం ఆదివారాలలో 9 ,8 వ తరగతికి చెందిన ఇద్దరు బాలికలను ఎలుకలు గాయపరచగా పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్సలు జరిపించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ' సూర్య ' ప్రిన్సిపల్ ను ఫోన్లో సంప్రదించగా ఇద్దరు పిల్లలను ఎలుకలు గాయపరిచిన మాట వాస్తవమేనని, విషయం తెలియగానే వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స జరిపించినట్లు తెలిపారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింత కుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని, హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు అన్నారు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ %డ%చైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్రావు , వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్,రామ రాజు, హేమచంద్ర,ధనూరి సాయికృష్ణ, మల్లారెడ్డి , చెన్నూరి శ్రీధర్, నాగేశ్వర్ అర్చకులు చిలుకముక్కు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధమే రాములు హత్య ఇద్దరి అరెస్టు డిమాండ్

### - బాన్సువాడ డి.ఎస్.పి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మద్నూర్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన మాగిరి రాములు ఈనెల 23ఆగష్టు నుండి సిర్పూర్ గ్రామంలో కనబడడం లేదని అతని అక్క ఎమ్మి లక్ష్మీబాయి తేదీ26ఆగష్టు నాడు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులుదర్యాప్తు ప్రారంభించారు. విచారణలో రాములు భార్య మాదాభాయ్ సిర్పూర్ గ్రామానికి చెందిన ఉష్కేల్వర్ శంకర్ మధ్య అక్రమ సంబంధం ఉన్నది అని తెలిసినది. వారి గురించి ఆరా తీసి తేదీ 30ఆగష్టు ఉదయం సలబద్పూర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వారు ఇద్దరు కలిసి బైక్ పై దెగ్లూర్ నుండి వస్తుండగా పట్టుకున్నారు. వారిని విచారించగా, శంకర్ మరియు మాధబాయ్ కి మధ్యగల అక్రమ సంబంధం కి రాములు అడ్డు పడుతుండటంతో రాములు ను హత్య చేయాలనీ నిర్ణయించుకున్నారు. వారి పథకం ప్రకారం తేదీ 22నాడు రాములును శంకర్ మద్యం తాగిపించి సాలూరా బ్రిడ్జి దగ్గరికి తీసుకెళ్లి కత్తి తో పొడిచి హత్య చేసి ఎవరు గుర్తించకుండా ఉండేలా సాలూరా బ్రిడ్జి పై నుండి నీళ్లలో పడేసారు. వారి ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు ప్రవేశపెట్టి జైలుకు తరలించడం జరిగింది. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఒక బైక్ రెండు ఫోన్లు ఒక చాకుఇట్టి కేసులోని పై ఇద్దరు నేరస్తులను గుర్తించడములో విచారణ అధికారులను యస్పి రాజేష్ చంద్ర

## ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో అండాశయ కంతి నీ తొలగించిన డాక్టర్ డాక్టర్ రవీంద్ర మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో 2.5 కేజీల అండాశయ కంతి నీ శస్త్ర చికిత్స ద్వారా సర్జరీ చేసి అండాశయా కంతిని తొలగించినట్లు డాక్టర్ రవీంద్ర మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండలం లోని కన్నారెడ్డి గ్రామానికి చెందిన అనురాధ (32) నాలుగు రోజుల కిందట కడుపునొప్పితో బాధపడుతూ తన భర్త మహేష్ తో కలిసి హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేరగా అక్కడి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయవలసిందిగా తెలియజేశారు. ఆపరేషన్ జాప్యం కావడంతో తీవ్రంగా కడుపునొప్పి రావడంతో అనురాధ భర్త మహేష్ వెంటనే ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి తీసుకురావడం జరిగిందని దాంతో డాక్టర్ రవీంద్ర మోహన్ అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించి అండాశయ కంతిని గుర్తించి పేషెంట్ అనురాధ భర్తకు తెలియజేసి ఆదివారం మూడు గంటలకు ఆపరేషన్ చేసినట్లు తెలిపారు పేషంట్ కోలుకుంటునట్లు తెలిపారు.

# గ్రామాల్లో బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు

**సూర్య,బీర్కూర్**

గ్రామాల్లో విచ్చలవిడిగా వీధి కుక్కలు హడలెత్తిస్తున్నాయి. ప్రతిరోజు ఎవరో ఒకరిని గాయపరిచి తీవ్ర దాడులు చేస్తున్న అధికారులకు చలనం లేకుండా వ్యవహరిస్తున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లాలన్న వాటిని చూసి హడలెత్తిపోతున్నారు. గత మూడు నెలల నుండి విపరీతంగా గ్రామంలో కుక్కలు పెరిగిన దాని పైన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ప్రత్యేక అధికారులు పాలనలో గ్రామాలలో అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రాబోవు రోజులలో వీధి కుక్కల పైన చర్యలు తీసుకోకపోతే మరింత ప్రమాదం బారిన పడుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగినచో ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు.

## భవిష్యత్తులో ఏఐటీయూసీలో భారీ చేరికలు

**సూర్య జగిత్యాల అర్బన్**

ఏఐటీయూసి లో భవిష్యత్లో భారీ చేరుకాలుంటాయని జగి త్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్ అన్నారు. జగిత్యాల జిల్లా లోని ఏఐటియుసి ఆధ్వర్యంలో పలు యూనియన్లకు చెందిన మహిళా నాయకురాళ్లు ఏఐటీయూసీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో టీఆర్ నగర్ వనిత, పద్మ,రాణి,తాటిపల్లి సెక్టార్ చెందిన నాయకురాళ్లు ఆదివారం ఏఐటీయూసీ లో చేరారు. ఈ సందర్బంగా వనిత, పద్మ రాణిలు మాట్లాడుతూ ఇకముందు ఎక్కువ సంఖ్యలో ఏఐటియుసిలో చేరుతారని తెలిపారు. రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో ఏఐటీయూసీలో చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భాగ్య, దయావతి, ఏఐటీయూసీ జగిత్యాల ఇంచార్జి వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.